తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం | పేజీలు : 08
2 ఆగస్టు 2025
Follow :



## పురాతన నిర్మాణాల జోలికి
# హైడ్రా వెళ్లదు

**హైదరాబాద్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** సంవత్సరాల క్రితం గతంలో ఎప్పుడో నిర్మించిన పురాతన నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదని హైడ్రా కమీషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మన్సూరాబాద్ డివిజన్ విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా చింతలకుంట ఆగమయ్యకాలనీలో జరుగుతున్న వరద కాలువ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం వివేకానందనగర్ కాలనీ నుంచి వచ్చిన పలు ఫిర్యాదుల మేరకు కాలనీలో పర్యటించారు. రోడ్ల ఆక్రమణపై ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్న నేపథ్యంలో ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల నుంచి వచ్చి ఫిర్యాదుల మేరకు వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం స్వయంగా నిజనిర్ధారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీ ఏర్పడి సమయంలోని లే అవుట్‌తో సంబంధిత డాక్యుమెంట్లను హైడ్రా కార్యాలయంలో అందజేయాలని కాలనీవాసులకు ఆయన సూచించారు. కాలనీలో ఇరుగు పొరుగు వారితో ఉన్న అంతర్గత గొడవల కారణంగా ఒకరిపై మరొకరు చేసిన ఫిర్యాదులు, గట్టు, గేటు పంచాయితీలను హైడ్రా వద్దకు తీసుకువస్తే స్పందించమని తెలిపారు. కాలనీలో కొన్ని రోడ్లు ఆక్రమణకు గురయ్యాయని, ప్లాట్లు ఓవర్ లాప్స్ అయ్యాయని హైడ్రా కమీషనర్ దృష్టికి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో హైడ్రా డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ తిరుమల్, జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ ఏసీపీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# భరోసా ఇవ్వండి
## స్మశాన వాటికలో నివాసం

- చేయూత అందించాలని అధికారులకు ఆదేశం
- విచారణ చేపట్టిన అధికారులు
- స్థిరనివాసం చెవిటి మూగ బాబుకు విద్య అందించడానికి చర్యలు



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు1 (జనం సాక్షి) :** ఎంతటి వారైనా చివరికి కాటికి చేరాల్సిందే... కాటికి చేరకముందే ఒక బడుగు కుటుంబం స్మశాన వాటికలో స్థిర నివాసము ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేరింది. తన జిల్లాలో ఒక బడుగు జీవి దుస్థితిని గురించి తెలుసుకున్న సీఎం శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. వెంటనే బడుగు జీవులకు ఆసరా కల్పించాలని అధికారులకు ఆగ మేఘాలపై ఆదేశాలు అందాయి. దీంతో అధికార యంత్రాంగం దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే... పరిగి పట్టణానికి చెందిన నారాయణ అనే వ్యక్తి రిక్షా నడుపుకుంటూ జీవనోపాధి సాధించాడు. కాలక్రమేన కుటుంబ పోషణ భారంగా మారింది. ఒక అద్దె ఇంట్లో ఉంటూ జీవన ఉపాధి సాగించిన నారాయణకు అద్దె చెల్లించి స్తోమత లేకపోవడంతో గంగపుత్ర స్మశాన వాటికలో తలదాచుకుంటున్నాడు. గత ఆరు నెలలుగా స్మశాన వాటికలో నివాసం ఉంటున్నారు. వారి దీనస్థితి గురించి ఒక జర్నలిస్ట్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలంధ్యాయి. ఈ మేరకు పరిగి రెవిన్యూ యంత్రాంగం. పిడిఆర్‌డిఏ. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. దాదాపు 40 సంవత్సరాల క్రితం కర్ణాటక చెందిన నారాయణ పరిధిలో తలదాచుకుని రిక్షా నడుపుకొని జీవనోపాధి సాగించుకుంటున్నారు. ఇంతకాలం అద్దె ఇంట్లో నివాసం ఉండగా ఆర్థిక పరిస్థితి బాగాలేక స్మశాన వాటికలో నివాసం ఉంటున్నారు. ఆయనకు ఒక కొడుకు కోడలు తో పాటు చెల్లెలి కొడుకు ఉన్నాడు. వీరంతా స్మశాన వాటికలోనే నివాసం ఉంటున్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వారికి స్థిర నివాసం తో పాటు మూగ చెవిటి గా ఉన్న బాబుకు విద్య అందించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. పరిధిలో తాత్కాలికంగా ఎక్కడైనా ప్రభుత్వ గదుల్లో నివాసం కల్పిస్తామని తరువాత స్థలాన్ని సేకరించి ఇల్లు నిర్మించడానికి రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. అలాగే మూగ చెవిటి గా ఉన్న బాబుకు స్పెషల్ హాస్టల్లో చదువుకోవడానికి వసతి కల్పించడానికి చర్యలు చేపట్టారు. బడుగు జీవి నారాయణ సమస్యను రెండు రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు తెలియజేశారు.

# శాంతి భద్రతలు అదుపులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలి





- ఘట్కేసర్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల స్వామికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

**ఘట్కేసర్, ఆగస్టు 1 జనంసాక్షి :**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పురపాలక సంఘం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన బాల స్వామిని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్, మాట్లాడుతూ.. సీఐ బాల స్వామికి శుభాకాంక్షలు తెలుపుతూ.. మున్సిపల్ ప్రజలకు అదేవిధంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికీ మెరుగైన సేవలు అందించాలని కోరుతూ.., అదేవిధంగా పట్టణ పరిధిలో శాంతి భద్రతలు అదుపులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా తప్పుడు కార్యాకలాపాలు కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసిసి మాజీ సెక్రటరీ కట్ట జనార్దన్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచేందర్ రెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు సామల అమరేందర్, మాజీ కౌన్సిలర్ కడపోళ్ళ మల్లేష్, సోసైటీడైరెక్టర్ ఉదయ్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కావడి మాధవ్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్, మాజీ వార్డు సభ్యులు వెంకట్ నారాయణ, డొంకనీ శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఫారూఖ్, సిరాజ్, మేకల దాసు, బద్రి,రహేమాన్ ,ఖయ్యుమ్, మల్లేష్ యాదవ్, జంగయ్య, మెట్టు రమేష్, సందీప్ రెడ్డి, మేకల సునీల్, సత్తిరెడ్డి,నర్ల మల్లేష్ యాదవ్, రఫీయుదిన్, సుధాకర్ రెడ్డి, రాజు, చిన్న యాదవ్ ,చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్‌లో బోనాల సందర్భంగా
# దేవాలయాల సానిటేషన్ చేయండి



**ఘట్కేసర్, ఆగస్టు 1జనంసాక్షి :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పనిబాట్ల సభ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రాబోయే ఆదివారం, ఆగస్టు 3న జరిగే బోనాల పండుగ సందర్భంగా గ్రామంలోని అన్ని అమ్మవారి దేవాలయాలు, కుల సంఘాల దేవాలయాలకు పెయింటింగ్, వీధి దీపాల ఏర్పాటు, గుంతలు ఏర్పడిన చోట మట్టి పోయించడం వంటి సానిటేషన్ పనులు చేపట్టాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, నాయకులు ఎం.పాల సుధాకర్ రెడ్డి, ఎర్రోళ్ల సత్యనారాయణ, వరికుప్పల లింగస్వామి, లక్ష్మా ఓడ్డి, కృష్ణా రెడ్డి, రోడ్డ యాదగిరి, ఎజ్జల రఘు, పనిబాట్ల సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ఏఐఎస్ఎఫ్ అడుగులు

- ఆకాష్ నాయక్
- ఒక మనిషి బతకాలంటే చెట్టు నాటాల్సిందే



**జిల్లెడ్ చౌదరిగూడ (జనంసాక్షి):** ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి తోడ్పడేలా కృషి చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు మండల కేంద్రంలో చౌదరిగూడ ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం చెట్టు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణను ఆకుపచ్చగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో వివిధ జాతుల మొక్కలు నాటబడ్డాయి. . ప్రతి ఒక్కరిలో పర్యావరణ స్పూర్తిని రగిలించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ ...ప్రతీ మనిషి బాధ్యతగా కనీసం ఒక చెట్టు నాటి దాన్ని పరిరక్షించాలన్నారు. కాలుష్యానికి చెక్ పెట్టేందుకు వృక్షాలు ప్రధాన ఆయుధమని, ప్రకృతి సమతుల్యత కోసం చెట్లు అనివార్యమని చెప్పారు. ఇది ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఏడాది వర్షాకాలంలో నిరంతరంగా కొనసాగించాలని ఉపాధ్యాయులు ఏఐఎస్ఎఫ్ నేతలు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత అలాగే ఉపాధ్యాయులు మాట్లాడుతూ...విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని,చెట్టును నాటడమే కాకుండా దాన్ని పరిరక్షించే బాధ్యతను కూడా వారు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులే ఎప్పటికప్పుడు మొక్కలను పర్యవేక్షణ చేస్తూ వాటి ఎదుగుదలపై నిత్యం శ్రద్ధ వహించాలని సూచించారు. ఒక మనిషికి ఒక చెట్టు అనే నినాదాన్ని శబ్దింపజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, , సుశీల, శిరీష, స్వప్న, పార్వతి, వాణి,కళ్యాణి, భానుచంద్రిక, శంకర్ గౌడ్, కుషాల్, శ్రీనివాస్, నరేందర్, సాయి తదితర ఉపాధ్యాయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లెడ్ చౌదరిగుడా మండల నాయకులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై టాస్క్ ఫోర్స్ దాడులు

- ఐదు ట్రాక్టర్లు, రెండు జేసీబీలు సీజ్
- జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు1 (జనంసాక్షి):** జిల్లాలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధి, లోని లాల్ సింగ్ తండా శివారులో అక్రమ ఎర్ర రాయి తవ్వకాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధి కారులు ఈ రోజు మెరుపు దాడి చేసి అక్రమంగా తవ్విన ఎర్ర రాయిని కర్ణాటక రాష్ట్రానికి తరలించడానికి సిద్ధంగా ఉన్న ఐదు ట్రాక్టర్లు, తవ్వకాలకు ఉపయోగిస్తున్న రెండు జేసీబీలను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి, వారిపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది అని అని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి ఎటువంటి అను మతులు లేకుండా ఇసుక, రాతి, మట్టి, మరియు ఇతర ఖనిజాలను అక్రమంగా తవ్వడం, తరలించడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపినారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపోదించు కోవాలి

- ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్



**శామీర్ పేట్ ( జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల శామీర్ పేట్‌లో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థి ఎన్నికలు జరిగాయి. విద్యార్థులు తమ ప్రతినిధులుగా తమ తోటి విద్యార్థులను ఎన్నుకొని విద్యార్థి సంఘ మండలిని ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజాస్వామ్య విధివిధానా లను పాటిస్తూ, చక్కటి నిబంధనలతో ఎన్నికలు నిర్వహించారు. కళాశాల కెప్టెన్,వైస్ కెప్టెన్, సెక్రటరీ , మొదలగు 12 విభాగాల్లో నామినేషన్లు జరి గాయి. అధ్యాపక బృందం ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. విద్యార్థుల్లో సమర్ధతను , నాయ కత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ప్రతి సంవత్సరం ఎన్నికల నిర్వహణ ఉంటుందని, విద్యార్థుల ఎన్నికల మండలిని ఏర్పాటు చేస్తా మని కళాశాల ప్రిన్సిపల్ డా. ఇష్రత్ పేర్కొన్నారు. గెలిచిన విద్యార్థి ప్రతినిధులను అభినందించారు. పూర్తి స్థాయిలో ప్రజాస్వామ్య ఎన్నికలు తల పించేలా ఎన్నికల నిర్వహణ జరిందని విద్యార్థుల కృషిని, అధ్యాపకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రాత్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూసూఫ్ ఖాద్రీని ఈద్గా

## కమిటీల నుండి తొలగింపు

- నయా ఈద్గాకు కొత్త ఇంచార్జీగా అబ్బు నియామకం



**జవహర్ నగర్, ఆగస్టు 1 (జనంసాక్షి):** జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, పాతవి-కొత్తవి ఈద్గాల కమిటీల నిర్ణయంతో, నయా ఈద్గా ఇంచార్జీగా ఉన్న మహ్మద్ యూసూఫ్ ఖాద్రీను అన్ని బాధ్యతల నుండి తొలగించారు. గతంలో కమిటీ ఆమోదం లేకుండానే అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆయన్ను తొలగిస్తున్నట్లు కమిటీ ప్రకటించింది. ఇకనుంచి నయా ఈద్గా (వికలాంగుల కాలనీ)కు సైయద్ ముబషీర్ అలియాస్ అబ్బు ఇంచార్జీగా, సైయద్, మహ్మద్ అక్తర్, మౌలానా సహాయులుగా కొనసాగనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు తేల్చిచెప్పినదేమిటంటే యూసూఫ్ ఖాద్రీ ఈద్గాలోకి అక్రమంగా ప్రవేశించడమూ, వసూళ్లు చేయడమూ, కొత్త బాధ్యతదారుల పనిని అడ్డుకోవడమూ జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎల్వోసి అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్



**బొంరాస్ పేట,ఆగస్టు 1(జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామా నికి చెందిన చాకలి అనిల్‌కు మంజూరైన రూ. 1,75,000 విలువ చేసే ఎల్వోసిని శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగులయ్య,మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నర్సింలు, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలి



**ఓయూ ఆగస్టు 01 (జనంసాక్షి):** 2023 ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని ఓయూ విద్యార్థి నాయకుడు కోట శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంచలన ఆరోపణ చేశారు. ఇరువురు 20 ఎకరాల భూమిని అఫిడవిట్‌లో చూపించలేదన్న కోట శ్రీనివాస్ సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం తమ వద్ద ఉందని అన్నారు. తప్పుడు అఫిడవిట్ సమర్పించిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణ చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**ఓయూ ఆగస్టు 01 (జనంసాక్షి):** ఎస్సీ వర్గీకరణ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 ఏళ్లుగా తాము అలుపెరుగని ఎన్నో పోరాటాలను చేస్తూ వచ్చామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ బద్ధంగా చేసిన కాంగ్రెస్ పార్టీకి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.

# ఎల్లప్పుడూ పేదల పక్షాన సిపిఐ

## ఆందోజు రవీంద్ర చారీ



**అబ్దుల్లాపూర్‌మెట్,ఆగస్టు 1(జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ఎప్పుడూ పేదల పక్షాన నిలిచే పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని రావి నారాయణరెడ్డి కాలనీలో ఉన్న సిపిఐ కార్యాలయ ఆవరణలో ఆదివారం జరిగిన మండల సమితి కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఎన్ని ప్రభుత్వాలు మారినా... పేదల బతుకులు మార్చే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యే వరకు సిపిఐ ఉద్యమానికి కట్టుబడి ఉంటుంది. ఎర్ర జెండా ఎల్లప్పుడూ ప్రజల కోసం రోడ్లపై ఉంటుంది” అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులను అభినందించిన రవీంద్ర చారీ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, పెన్షన్లు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశంలో అజ్మీర్ హరిసింగ్ నాయక్‌ను నూతన మండల కార్యదర్శిగా, కేతరాజు నర్సింహాను సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంతం మాధవ్ రెడ్డి, దిగోజు వేణుగోపాల్ చారీ, కాటి అరుణ, వట్టి నవనీత, తైలి మధు పాల్గొన్నారు. అలాగే మండల నేతలు యేశాల నర్సింహా, దాసరి ప్రసాద్, ఆమనగంటి వెంకన్న, చిర్ర శేఖర్, నారాయణ రెడ్డి, పుల్లయ్య, రాజు గౌడ్, రాములు, రమేష్, చింత వెంకటేష్, పాల్గొన్నారు.

### కళాకారుల నృత్యాల మధ్య..

## ఫలహార బండి ఊరేగింపు

- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాలు



**ఉప్పల్ ఆగస్టు 01 (జనంసాక్షి):** మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యం లో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది.మహంకాళి బోనాల ను పురస్కరించుకొని గురువారం ఉప్పల్‌లో ఎంపీఆర్ ఆధ్వర్యంలో జరి గిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది. ఫలహారం బండి ఊరే గింపు, దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్‌లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది.

### ఆర్టికల్చర్ రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కు సన్మానం



**యాచారం ,ఆగస్టు 1(జనంసాక్షి):** ఆర్టికల్చర్ రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు డైరెక్ట ర్ గా సురేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం గడ్డమల్లయ్య గూడ మాజీ సర్పం చ్ సురేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ మరెన్నో పదవులు పొంది మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## దాతల చేయూత హర్షనీయం

- మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్



**షాబాద్, ఆగస్టు 01(జనంసాక్షి):** ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి చేయూత అందివ్వడం ఎంతో హర్షనీయం అని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగరగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, ఐడి కార్డ్స్, బెల్టులు, టైలు, మొదలగు విద్యాసామాగ్రిని అలాగే మంచినీటి కొరకు వాటర్ ప్యూరిఫైయర్ని మండల విద్యాధికారి తో కలిసి అందించిన దాతలు నరేందర్, విఠల్ గౌడ్. ఈ కార్యక్రమంలో విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... భవిష్యత్తు తరాలకు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అవ సం మని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. వీలైనంతవరకు విద్యార్థులకు చేయూతనందిస్తే రాబోయే రోజుల్లో విజయాలు పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయురాలు కవిత, మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, గ్రామస్తులు వెంకటేష్, ముక్తారా, సలీం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### హైకోర్టు అదనపు న్యాయమూర్తికి అభినందనలు



**హైదరాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి):** నూతనంగా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించబడ్డ జి ప్రవీణ్ కుమార్ ని న్యాయవాది అఖిలభారత గ్రాహక్ పంచాయతీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి భాగ్యనగర్ లీగల్ సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్ మాణిక్, హైకోర్టు అడ్వకేట్ స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్ కాటా అరవింద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు న్యాయవాది కేవలం వాదించే వ్యక్తి కాదు న్యాయాన్ని పరిరక్షించే వ్యక్తి..సమాజంలో నిజాయితీ, సేవా సేవా భావంతో కలిగి ఉండాలని అన్నారు.

# ప్రయాణికులకు హాని కలగొద్దు

- సమస్యలు మా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తాం
- కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ రెడ్డి





ప్రయాణికుల గమ్యం సురక్షితంగా సాగాలని అందరూ కోరుతుంటారు. కానీ రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా సిసి రోడ్డుకు మధ్యలో ఏర్పడి వాహన ధరల రాకపోగాలకు అంతరాయం కలి గిన విషయం తెలిసిందే వార్త కథనాలకు స్పందించిన కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలు ఎవరు కూడా ఇబ్బందుల్లో ప్రయాణించొద్దని ప్రయాణికులకు ఎలాంటి కీడు జరగకుండా కాంగ్రెస్ పార్టీ రోడ్ల మరమ్మతులు చేపడుతుందని కుందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని భారత్ పెట్రోల్ పంపు నుండి ఉమ్మెంత్యాల వెళ్లే రోడ్డులో గాడిబాయి వరకు రోడ్డు మధ్యలో గుంతలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెమని చెప్పారు.స్పందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో తక్షణమే మరమ్మతులు చేయించినట్టు కొందుర్గు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రాములుగౌడ్, జి బి కృష్ణ, చేవెళ్ల కృష్ణయ్య, నరేందర్, మానయ్య, పెంటయ్య, కావలి యాదయ్య, గల్.అశోక్. రమేష్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### వీధి కుక్కలు, పిల్లుల కోసం షెల్టర్ల ఏర్పాటు అభినందనీయం

- బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల



**ఖైరతాబాద్, ఆగస్ట్ 01 (జనంసాక్షి) :** వీధి కుక్కలు ,పిల్లుల కోసం మొబైల్ షెల్టర్లను ఏర్పాటుకు పా ప్రొటె క్ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని ప్రముఖ నటి, జంతు సంక్షేమ ఉద్యమకారిణి, బ్లూక్రా స్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల అన్నారు. దేశమంతటా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వీధి కుక్కలకు రక్షణ కల్పిం చేందుకు మార్స్ పెట్‌కేర్, ఇన్‌స్టామార్ట్ కలిసి సంయుక్తంగా పా ప్రొటెక్‌ను హైదరాబాద్‌కు విస్తరిం చడం పట్ల శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని నగరాల్లో కూడా ఈ తరహా కార్యక్రమాలు చేప ట్టాలని సూచించారు. మార్స్ పెట్ కేర్ ఇండియా ఎండీ సలిల్ మూర్తి, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వైస్ ప్రెసి డెంట్ అర్జున్ చౌధరి మాట్లాడుతూ ఇప్పటికి దేశ వ్యాప్తంగా మొత్తం 700 షెల్టర్లను ప్రారంభించినట్లు తెలిపారు.

### కురుమ సంఘం బలోపేతానికి అందరం కలిసి కట్టుగా ముందుకు సాగాలి



**శంకర్ పల్లి ఆగస్టు 01 (జనంసాక్షి):** కురుమ కులస్తులు తమ పిల్లలను బాగా చదివించి మంచి ప్రయోజకులుగా తయారు చేయాలని శంకర్ పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ లు పేర్కొన్నారు. శంకర్ పల్లి మండలం అంతప్ప గూడ గ్రామంలో శుక్రవారం కురుమ సంఘం గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు బండమీది వెంకటయ్య ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ అంతప్ప కూడా మాజీ సర్పంచ్ బీదయ్య ఆధ్వర్యంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ కులస్తులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదనంతరం కురుమ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతప్ప గూడ కురుమ సంఘం అధ్యక్షునిగా ఎం చిలకయ్య అంతప్ప గూడ కురుమ సంఘం అధ్యక్షునిగా ఏం. చిలకయ్య, ఉపాధ్యక్షుడిగాడి అనంతయ్య, ప్రధాన కార్యదర్శిగా కిష్టయ్య, కార్యదర్శిగా శివకుమార్ కోశాధికారిగా బీరయ్య కార్యవర్గ సభ్యులుగా అనంతరాములును ఎన్నుకున్నట్లు తెలిపారు. కురుమ సంఘం పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

### యూరియా డిఏపి అధిక ధరలకు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- రైతు సంఘం జిల్లా ఉపధ్యక్షులు ఆర్ మహిపాల్



**తాండూరు అగస్టు 1(జనంసాక్షి):** యూరియా డిఏపి పై ఎక్కువ రేటుకు అమ్ముతున్న ఫర్టిలైజర్ యజమానులపై చట్ట చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపధ్యక్షులు ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలో రైతుల సమావేశం నిర్వహించారు. తాండూర్ నియోజవర్గంలోని యాలాల, బషీరాబాద్, పెద్దేముల్,తాండూర్ మండలాల లో ఫర్టిలైజర్ షాపులలో రైతు ఆగ్రోస్ షాపులో యూరియా డిఏపి ప్రభుత్వం రేట్ కన్నా 200 అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫర్టిలైజర్ యాజమాన్యాలపై ప్రభుత్వము చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అగ్రికల్చర్ అధికారుల పర్యవేక్షణ నిరంతర పెరగాలని రైతు సంఘం తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కాకుండా గ్రామాలలో కూడా అడ్డగోలుగా పుట్టుకొస్తు న్న ఫర్టిలైజర్స్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ అధికారులకు డిమాండ్ చేశారు. లేనిచో దీనిపై అగ్రికల్చర్ కార్యాలయంముందు ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్క య్య, రైతులు కిషన్ నాయక్ ,రుస్తుం, రాంచందర్ ,మహమ్మద్ మహీమూద్ ,సతీష్ ,నర్సింలు బాధ్యితులు పాల్గొన్నారు.

### రజక సంఘం భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కార్పొరేటర్



**హయత్ నగర్, ఆగస్టు 01 (జనంసాక్షి):** హయత్ నగర్ పాత గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులు, రజక సంఘం సభ్యులతో కలసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రజక సంఘం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగిందని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం అవుతా యని వారు రజక సంఘం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, రజక సంఘం సభ్యులు బండారి రవీందర్, బండారి స్వామి, బండారి మహేష్, బండారి నరేష్, ఎర్ర కుమార్, వేముల కుమార్, బండారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నతమైన చదువుల కోసం వెళ్తున్నారా..

# ఒక్క క్షణం ఆలోచించండి..!

జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, కుటుంబసభ్యులు కూడా అంతే ముఖ్యం. మీరు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో, తలకుమించిన ఆర్థికభారం మోస్తూ మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుతూ,అహర్నిశలు కష్టపడుతున్నారు. మీ ప్రాణాలే వాళ్ళ ప్రాణాలుగా కష్టాలను కడుపులో దాచుకొని మీ చిరునవ్వు కోసం తాపత్రేయపడుతున్నారు. మీరు మంచి లక్ష్యంతో ఉన్నతమైన చదువుల కోసం తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను, మీతోటి మిత్రులను వదిలేసి దూరంగా వెళ్తున్నారు. మీ ఈ ప్రయాణం కొనసాగిస్తున్నది చదుకోసమే అనే విషయాన్నీ అనుక్షణం జ్ఞాపకం ఉంచండి. మీ ఈ ప్రయాణంలో చదువుకు విలువ ఇవ్వండి, సామజిక కార్యక్రమాల పట్ల దృష్టిని కేంద్రీకరిస్తూ, మీకు ఇష్టమైన ఆటపాటలలో, సంగీతం, ఇతర క్రీడలలో ప్రావిణ్యం సంపాదించండి. మీరు చదివే విద్యనే మీ భవిష్యత్తుని నిర్దేశిస్తుంది. సామాజిక దృక్పథం అలవాటు చేసుకుంటే, మిమ్మల్ని చైతన్యవంతులను చేస్తుంది, మనస్సుకు ప్రశాం తతను చేకూరుస్తుంది. మీ ఆటలు మిమ్మల్ని శారీరకముగా బలంగా మారుస్తాయి. ఆత్మస్థయిర్యం పెరిగి, మెదడును చురుగా చేస్తుంది. మీ లోకం నుంచి బయట ప్రపంచానికి వచ్చినప్పుడు ప్రతిదీ కొత్తగా ఉంటుంది, ఆకర్షిస్తూ ఉంటుంది.. ప్రతి ఆకర్షణ మీ ఆదీనంలో ఉండాలి. చెడు వైపు ఒక్క అడుగు వేసినా మీ జీవితాన్ని కబళించేస్తుంది, మీ కుటుంబ పరిస్థితులను తారుమారు చేస్తుంది, సమాజంలో మీ మీద ఉన్న గౌరవం తగ్గిపోతుంది, ఆకర్షణలో మునిగిపోతే అంతం అయ్యేది మీరే కాదు మీ కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు అనే విష యాన్ని అనుక్షణం జ్ఞాపకం ఉంచుకోండి. మీరు చేసే ఏ పని నైనా ఒకటికి రెండుసార్లు మీ కుటుంబ సభ్యులను, సమాజం లో వాళ్లకు ఉండే గౌరవమర్యాదలు ఆలోచించుకొని అడుగు ముందుకు వేయండి, మమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి, మీకు తప్పు అనిపిస్తే ఆగిపోండి. మద్యం, డ్రగ్స్, స్మోకింగ్, ర్యాగింగ్ లాంటి దురలవాట్లకు దూరంగా ఉండండి. ఆకర్షణలో దరి చేరనీయకండి, చదువుకోసం వెళ్లారు అనేది అనుక్షణం మదిలో ఉంచుకోండి, ఇతర పొరపాట్లు చేయకుండా ఎప్పటి కప్పుడు మిమ్మల్ని మీరు నియంత్రించుకోవాలి. ఎలాంటి స్థితి నైనా ధైర్యంగా ఎదుర్కోవాలి. మీ చదువు ప్రయాణం ఉన్నతం గా




మారాలి, ప్రతి నెల ఎదో ఒకరోజు మీకు దగ్గర్లో ఉన్న స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే సేవ కార్యక్రమాలలో పాల్గొనం డి. సమాజం పట్ల, పరిస్థితుల పట్ల అవగాహనా వస్తుంది, సమాజ పరిస్థితులు ఎలా ఉన్నాయి అనే విషయాలు మీకు బోధ పడుతాయి. విరివిగా సేవ కార్యక్రమాలలో పాల్గొనండి. స్వచ్ఛ oద సంస్థల నుంచి సేవ ప్రశంసా పత్రాన్ని తీసుకోండి, చదు వు తర్వాత మీ ఉద్యోగ అన్వేషణలో ప్రశంసాపత్రం చాల ఉపయోగకరంగా ఉంటుంది. కాలానుగుణంగా వచ్చే అన్ని సాఫ్ట్వేర్ కంపెనీలు, ఇతర కంపెనీలు సేవ దృక్పథం కలిగి నవాళ్లనే తీసుకునే ప్రయత్నం చేస్తాయి. ఉద్యోగం నిబద్ధతతో చేయగలరా లేదా అనేది చూస్తారు, ఓపికతో చేయగలరా లేదా అనే విషయాలను కూడా పరిగణంలోకి తీసుకుంటాయి. సేవ దృక్పథం ఉందా లేదా అనే విషయాలు గమిస్తారు. మీ చదువుకున్న సర్టిఫికెట్స్ తో పాటు ప్రశంసా పత్రం కూడా అంతే అవసరం పడుతుంది. చిన్న తప్పటడుగు వేసినా మీ పరిస్థితులు మారిపోతాయి. మంచి ఆలోచనలతో ఆత్మస్థయి ర్యంతో ధైర్యంగా అడుగు వేయండి, మీ చదువు ప్రయాణం సాఫీగా సాగనీయండి, మీ తల్లిదండ్రుల ఆశలకు మీరు ఇచ్చే రూపమే మీ ఉన్నతమైన చదువు సాధించడం. మీ ఉన్నతమైన చదువు మీకే కాదు, రాష్ట్రానికి, దేశానికి కూడా అవసరం. మీలో ఉండే ప్రతిభ మరెందరికో ఆదర్శం అవ్వాలి.



వై. సంజీవ కుమార్,
ఫౌండర్, ప్రెసిడెంట్,
స్కై ఫౌండషన్,
9393613555, 9493613555

## భౌతిక శాస్త్రంలో ధర్మపురి మధుకు డాక్టరేట్ ప్రధానం

**హయత్ నగర్, ఆగస్టు 01(జనంసాక్షి):** హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ధర్మపురి మధుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. ఉపేందర్ పర్యవేక్షణలో " హెటెరోవాలెంట్ మెటల్ ఆక్సైడ్ ఆధారిత సెమీకండక్టర్ ఫోటోక్యాటాలసిస్ ద్వారా మురుగునీటి నుండి సేంద్రీయ రంగులను తొలగించడం పై పరిశోధనలు " అనే అంశంపై పి హెచ్ డి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ ను ప్రధానం చేసింది. వీరి స్వస్థలం కాకరవాయి గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా. ఈ సందర్భంగా ధర్మపురి మధు మాట్లాడుతూ నేను పిహెచ్‌డి పూర్తి చేయడానికి సహకరించిన డాక్టర్ జి ఉపేందర్, నా కుటుంబ సభ్యులు, మిత్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివా సరెడ్డి, ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ, అధ్యా పక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యా ర్థులు హర్షం వ్యక్తం చేసి, వారిని అభినందించారు.



## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ నాయకులు

- **బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి**

**షాబాద్, ఆగస్టు 01(జనంసాక్షి):** మోసపూరిత హా మీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద వేడు కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతి రెడ్డి, రవి, మల్లేష్ గౌడ్, యాదయ్య, రాఘవేందర్, సాయి, అంజిరెడ్డి, శ్రీధర్ తదితరులు పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, అనంతరం వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క గ్యారెంటీని కూడా సంపూర్ణ ంగా అమలు చేయలేకపోయిందని అన్నారు. రైతులకు సరైన సమయాల్లో రైతుబంధు అందలేక పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టాలు



మొదలయ్యాయి అన్నారు.పార్టీని నమ్మలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి పోరాట దిశగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ చక్కటి దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండోని అశోక్, మధుసూదన్ రెడ్డి, కృష్ణయ్య, బాల్ రాజ్, ప్రసాద్, మాణిక్య రెడ్డి, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేవెళ్ల కు మందకృష్ణ మాదిగ రాక

**చేవెళ్ల, ఆగస్టు 01 (జనంసాక్షి):** నేడు శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పెన్షన్ దారుల సభ నిర్వమిహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, రాష్ట్ర సీనియరానాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ తెలిపారు. శుక్రవారం వారు చేవెళ్లలో మాట్లాడుతూ... చేవెళ్లలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో నిర్వహించే పెన్షన్ దారుల సభ ఏర్పాట్లను ఎమ్మార్పీఎస్ నాయకులు పరిశీలించారు. ఈసభ చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర గార్డెన్లో మద్యాహ్నం 1 గంటకు ప్రారంభం అవుతుందన్నారు. పెన్షన్ దారులసభ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిదిగా హాజరు కానున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతవులు, చేయూత పెన్షన్ 4 వేలకు, వికలాంగుల పెన్షన్ 6వేలకు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ హామీని నెరవేర్చాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజురు చేయాలని డిమాండ్ సభలో చేయడం జరుగుతుందన్నారు. పెద్ద సంఖ్యలో పెన్షన్ దారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మర్పల్లి ఏపీఎంగా సమ్మయ్య

**మర్పల్లి ఆగస్ట్ 01 (జనంసాక్షి):** మండల మహిళా సమాఖ్య ఏపిఎంగా సమ్మయ్య శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. స్వయం సహాయక పొదుపు సంఘాల రుణాలను ఇప్పించడంలో కృషి స్త్రీనిధిలో రుణాలను మంజూరులో అర్హులకే ఇస్తామన్నారు. పసుపు సంఘాలు సభ్యులు రుణాలు సకాలంలో చెల్లించి అధిక రుణాలు పొందాలనిసూ చించారు.సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇది వరకు ఇక్కడ విధులు నిర్వహించిన మధుకర్ మోమిన్పేట్ మండల ఏపీఎంగా బదిలీ అయ్యారు.



### గ్రామ పంచాయతీ

## కార్యాలయం స్మశాన వాటిక పక్కన నిర్మించొద్దు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1(జనంసాక్షి):** నూతన గ్రామపంచాయతీ కార్యాలయం స్మశాన వాటిక పక్కన ఏర్పాటు చేయడం తమకు ఇష్టం లేదని ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ ప్రదేశంలోనే నూతన పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా చెన్నంపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం కొంతమంది గ్రామానికి చివర్లో స్మశాన వాటిక ప్రక్కన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు కోసం ముగ్గు పోసారని పనులను నిలిపివేసి ప్రస్తుతమున్న ప్రదేశంలోనే పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యేను కోరుతున్నారు. గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం గ్రామ స్తుల నిర్ణయం తీసుకోకుండానే కొంతమంది ఏక అభిప్రాయంతో ఈ నిర్మాణానికి పూనుకున్నారని విమర్శించారు. ఉన్నతస్థాయి అధికారులు కల్పించుకొని తక్షణమే స్మశాన వాటిక పక్కన ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణం ఆపివే యాలని కోరుతున్నారు. లేనిపక్షంలో తామే భవన నిర్మాణ అడ్డుకుంటామని హెచ్చరించారు.



## నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

- **తహసిల్దార్ పురుషోత్తం**

**మర్పల్లి ఆగస్టు 01 (జనంసాక్షి):** రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర స్పీకర్ చేతులమీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ పురుషోత్తం శుక్రవారం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో 987 నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని నేడు మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాల యంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజే యన్నట్టు ఆయన తెలిపారు.



## బోనాల పురస్కారాలలో అలరించిన నృత్యం



**రాజేంద్రనగర్,ఆగస్టు1(జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల నృత్య రూపకం ఆహుతులను కట్టిపడేసింది. గురువారం రవీంద్ర భారతిలో శ్రీ మహాకాళి మహేష్‌గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి బోనాల పురస్కారాలను హరియా ణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అందజేశారు. ఈ సందర్భంగా కళాకారుల సాం స్కృతిక ప్రదర్శనలో దిస్ లెట్ స్కూల్ 6వ తరగతి చదువుతున్న అవార్ సుప్రజ బృందంతో కలిసి భరత వేదం పాటలో దీపపు కందెలు చేత్తో పట్టుకొని చేసిన నృత్యం ఆహుతులను అలరించింది.